RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

రిపోర్టర్లు కావలెను
MSG మన సాక్షి గొంతుక
మన సాక్షి గొంతుక పేపర్ & ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని
అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు
అన్ని నియోజకవర్గాలకు
రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉండి సమస్యల
పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత
మన సాక్షి గొంతుక
CONTACT
7095686969
9676333440

తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :01 సంచిక :01 పేజీలు : 6 శుక్రవారం 30 మే 2025

# కన్ఫ్యూజన్ లో లేను... క్లారిటీతోనే ఉన్నా

మన సాక్షి గొంతుక డెస్క్ తాను కన్ఫ్యూజన్ లో లేనని, క్లారిటీతోనే ఉన్నానని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కాంగ్రెస్ మునిగే నావ అని, ఆ పార్టీలో చేరబోనని చెప్పారు.రాహుల్ గాంధీ కరెక్టుగా ఉంటే దేశానికి బీజేపీ దరిద్రం పట్టకపోయేదని అన్నారు. తనకు కొత్త పార్టీ అవసరం లేదని, ఉన్న పార్టీని కాపాడుకుంటేచాలని అన్నారు. తాను అమెరికాకి వెళ్లే 20 రోజుల ముందు నుంచి వరుసగా తనపై కుట్రలు మొదలయ్యాయని అన్నారు. ఈ విషయాన్ని అప్పుడే చెప్పానని అన్నారు. అమెరికాకి పొయ్యి వచ్చేలోపు ఆ కుట్రలు చేసేశారని చెప్పారు. పార్టీలో కోవర్టుకు ఎవరు.. ఎందుకు వాళ్ళను కట్టడి చేయడం లేదని ప్రశ్నించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ కి ప్రోటోకాల్ ప్రకారం గౌరవం ఇస్తానని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో స్థాపించిన సాంస్కృతిక విభాగమే జాగృతి అని అన్నారు. అప్పుడు చురుగ్గా పనిచేశామని తర్వాత కేసీఆర్ సూచనలో స్లో అయ్యామని అన్నారు. ఇప్పుడు మళ్లీ రేవంత్ లాంటి ఉద్యమ ద్రోహి సీఎంగా ఉండడంతో మళ్లీ ఆక్టివ్ చేస్తున్నామని చెప్పారు. తాను ఏ తప్పు చేయలేదని, తల వంచనని క్లారిటీ ఇచ్చారు.



# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం నిజమే..



మన సాక్షి గొంతుక డెస్క్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆసక్తి కర అంశాలు వెల్లడించారు.బీఆర్ఎస్ నేత కవిత సంచలన వ్యాఖ్యలు చేసారు. తాను జైల్లో ఉన్న సమయంలోనే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం గురించి చర్చ జరిగిందని.. తాను వ్యతిరేకించానని చెప్పుకొచ్చారు. బీజేపీలో విలీనానికి తాను అడ్డుగా ఉన్నాననే కేసీఆర్ కి దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ కవిత చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. ఇప్పుడు ఇదే వ్యాఖ్యల పైన బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు నిజమే అని అనుకుంటు న్నానని చెప్పారు.పెద్ద ప్యాకేజీ దొరికితే తమ వాళ్లు (బీజేపీ) కూడా ఎప్పుడో బీజేపీని బీఆర్ఎస్‌లో కలిపేసేవారంటూ మరో సంచలనానికి తెర తీసారు.

# మాకూ కేబినెట్‌లో చోటివ్వండి.



మన సాక్షి గొంతుక డెస్క్ మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం గురించి సీఎం, పీసీపీ, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ కి తెలిపే ఢిల్లీ వచ్చాం. మాది న్యాయమైన డిమాండ్. మాదిగ. కులస్తునికి ఖచ్చితంగా కేబినెట్ లో స్థానం కల్పించాలి. తెలంగాణలో మాదిగ సామాజికవర్గం పెద్ద సామాజిక వర్గం. మాదిగ సామాజిక వర్గ ప్రజలకు న్యాయం జరగాలంటే మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గ ప్రతినిధి ఉండాలి.మాదిగ వర్గం మొదటి నుంచి కాంగ్రెస్ కి అండగా ఉంది. మాలలకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల మాకు అభ్యంతరం లేదు. మంత్రివర్గంలో ఎవరుండాలనేది నిర్ణయించేది అధిష్టానం కాబట్టి ఢిల్లీ వచ్చాం. మంత్రివర్గంలో మాదిగలకు కచ్చితంగా స్థానం లభిస్తుందని ఆశిస్తున్నాం. మొదటి కేబినెట్ ఏర్పాటులో మాకు అవకాశం దక్కుతుందని భావించాం. ఇప్పుడు రెండోసారి కేబినెట్ విస్తరణ జరుగుతుంది కాబట్టి ఇప్పుడు మరోసారి మాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం. మాదిగ సామాజిక వర్గంలో ఏ ఎమ్మెల్యేకు అవకాశం ఇచ్చిన మాకు అభ్యంతరం లేదు' అని వారు స్పష్టం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వానికి స్టార్ హీరో అల్లు అర్జున్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో ఆయన ఉత్తమ నటుడిగాఎంపికయ్యారు.పుష్ప2' లో నటనకు గానూ బన్నిని ఈ అవార్డు వరించింది. ఈ క్రమంలో అల్లు అర్జున్ ఎక్స్ వేదికగా స్పందించారు."తొలిసారి ప్రకటించిన 'గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2024'లో ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికవడం నాకు దక్కిన నిజమైన గౌరవం. ఇందుకు తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ ప్రశంసలన్నీ దర్శకుడు సుకుమార్, చిత్ర నిర్మాతలు, మొత్తం పుష్ప టీమ్‌కు దక్కుతాయి. ఈ అవార్డును నా అభిమానులకు అంకితం చేస్తున్నా. మీరు అందిస్తున్న సహకారం ప్రతిసారి నాలో స్ఫూర్తినింపుతుంది" -ఎక్స్‌లో అల్లు అర్జున్



# రాసిపెట్టుకోండి, కలిసే ఉంటాం



మన సాక్షి గొంతుక డెస్క్ రెడ్ కలర్ చూసినా వాళ్లకు నిద్ర పట్టడం లేదని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడులో జరిగిన బహిరంగ సభలో లోకేష్ కీలక ప్రసంగం చేసారు.వైసిపి విధ్వంస పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది, దేశానికే అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ ను అప్పులప్రదేశ్ గా మార్చేశార ని చెప్పుకొచ్చారు. టీడీపీ లో కార్యకర్తే అధినేత అని లోకేష్ స్పష్టం చేసారు. ఆరు శాసనాలే శ్వాసగా పని చేస్తామని.. కార్యకర్తలు ఎప్పుడైనా తనను కలవచ్చని వెల్లడించారు. పవన్ తనకు అన్న లాంటి వారని.. కూటమి లో విడాకులు ఉండవని తేల్చి చెప్పారు.

# మావోయిస్టు కీలక నేత హిడ్మా అరెస్టు



మన సాక్షి గొంతుక డెస్క్ మావోయిస్టు కీలక నేత కుంజం హిడ్మా పోలీసులకు చిక్కాడు. మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్న హిడ్మాను ఒడిశా పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. కోరాపుట్ జిల్లాలోని బోయిపారిగూడ ప్రాంతంలోని అడవిలో సోదాలు నిర్వహిస్తున్న సమయంలో హిడ్మాను అరెస్టు చేసినట్లు ఒడిశా పోలీసులు వెల్లగించారు.అడవిలోని ఒక కొండ వద్ద మావోయిస్టు శిబిరాన్ని కనుగొంది. తర్వాత జరిగిన సోదాల్లో మావోయిస్టు నేత కుంజం హిడ్మా సమీపంలోని పొదల్లో దాక్కునేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అయితే ఆ మిగిలిన మావోయిస్టులు తప్పించుకుని పారిపోయారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

### ఎంపీని సన్మానించిన బచ్చన్నపేట నాయకులు



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా కేంద్రంలో బచ్చన్నపేట మండలానికి చెందిన 16 సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కుల పంపిణీ కార్యక్రమం జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో జరిగిన సమావేశ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి తో కలిసి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి శాలువలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అల్వల ఎల్లయ్య, జంగిటి విద్యనాథ్,జిల్లా సందీప్, ఎండి మసూద్, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, నిడిగొండ శ్రీనివాస్, కోడూరి మహాత్మ చారి, గిద్దల రమేష్, గణపురం నాగేష్, అక్కిరెడ్డి శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, అంబాల ఆగయ్యగౌడ్, జ్యోతి భాస్కర్, గుర్రపు బాలరాజు, ఆరుగొండ పరశురాములు, పిన్నింటి బాపురెడ్డి, జంగిలి స్వామి, పస్తం పోశయ్య,దిడిగా రమేష్, కొండహరికృష్ణ, కళ్లెం రమేష్, సందెల రాములు, కూరాకుల రవి కాంగ్రెస్పార్టీనాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ నియోజకవర్గం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడానికి విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించిన జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కంచ రాములు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సర్వల నర్సింగరావు, సేవాదళ్ రాష్ట్ర సెక్రటరీ సుంకర శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ ,బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాయ మల్లేష్, గుజ్జుల మధు లింగాల వెంకటరెడ్డి లింగాల రాజేందర్ రెడ్డి బచ్చన్నపేట ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తో పాటు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి.కిషన్ రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గుర్క. జైపాల్ యాదవ్ ఉన్నారు... రంగారెడ్డి జిల్లా కలెక్టర్కార్యాలయంలో జరిగిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం,ఇబ్రహీంపట్నం,కల్వకుర్తి నియోజకవర్గాలకు చెందిన ఫార్మసిటీ భూముల అంశాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గ హయాంలో కేటాయించిన భూములకు కంపైన్సేషన్ ఇవ్వాలని ఎకరానికి గుంట చొప్పున ఇల్ల జాగను ఇల్లు కట్టుకోవడానికి కేటాయించి పట్టాలివ్వడం జరిగిందని అదేవిదంగా భూములు తీసుకున్న అందరికి పట్టాలు అందజేయలేదని మిగతా వారందరు కూడా పట్టాలు అందజేయాలని అట్లాగే ప్లేస్మెంట్ కూడా చూపించాలని కలెక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు..

# ముగిసిన ఎంసిపిఐ రాష్ట్ర మహాసభలు...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 29 హైదరాబాద్ పట్టణంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాలు పోగుల ఆగయ్య నగర్ లో ఈనెల 26వ తేదీన ప్రారంభమైన ఎంసిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు 27న మరియు 28 తేదీలలో 16 జిల్లాల నుండి పాల్గొన్న 231 అందులో మహిళ ప్రతినిధులు 29 మంది ప్రతినిధులతో ఉత్సాహపూరితంగా జరిగాయి ఈ సందర్భంగా 28వ తేదీన రైతుల డిమాండ్లపై వరంగల్ నగరంలో నిర్వహించిన రైతు ప్రదర్శన రైతు బహిరంగ సభలు బ్రహ్మాండంగా విజయవంతమైన తెలంగాణ ఎంసిపిఐ రాష్ట్ర కమిటీ నూతన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు వరంగల్ నగరంలో వెంకట్రామ జంక్షన్ లో గల ఎంసిపిఐ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహాసభల తీర్మానాలనుతెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని చంద్రశేఖర్ ప్రకటించారు ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలించిన బిజెపి దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని ఫలితంగా కార్మిక ,కర్షక, విద్యార్థి, ఉద్యోగ మేధావులలో సైతం ప్రభుత్వంపై పెరిగిపోతున్న అసంతృప్తి నుండి ప్రజల దృష్టి మలీల్చేందుకు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్తో యుద్ధం ప్రకటించి ప్రజలలో దేశభక్తిని రెచ్చగొట్టడం ఆపరేషన్ కగారు పేరుతో ఈ దేశ పౌరులను సభ్యులను వేటాడి చంపి కనీసం చంపబడ్డ వారి శవాలను వారి కుటుంబ సభ్యులకు కూడా ఇవ్వకుండా పోలీసులతో తగలబెట్టించడం లాంటి చర్యలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటేనే పౌరులు భయపడేలా విధంగా చేస్తూ కేంద్ర పాలకులు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు వీరిని ఇలాగే వదిలేస్తే ఈనాడు ఏజెన్సీ ఆదివాసులపై గురిపెట్టిన ఆపరేషన్ ఆ తర్వాత కాలక్రమేనా గ్రామీణ మైదాన ప్రాంత ప్రజలపై కొనసాగే ప్రమాదం లేకపోలేదని ఆ ప్రమాదాన్ని అడ్డుకునే శక్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉన్నదని అందుకు ప్రజలను సమీకరించాలంటే ఆ ప్రజలకు నమ్మకాన్ని కలిగించేందుకు ముందు దేశంలోని కమ్యూనిస్టు పార్టీలన్నీ ఏకం కావాలని అందుకు పెద్ద కమ్యూనిస్టు పార్టీలైన సిపిఎం సిపిఐ చొరవ తీసుకోవాలని చంద్రశేఖర్ స్పష్టం చేశారు తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరములు పరిపాలించి ప్రజా అసంతృప్తిని కెసిఆర్ మూటగట్టుకుంటే ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ అదే స్థాయిలో అసంతృప్తిని ఎదుర్కొంటున్నది ఈ ప్రభుత్వ పని విధానము ఇలాగే ఉంటే ఈ అసంతృప్తిని బిజెపి సొమ్ము చేసుకోవాలని ప్రయత్నిస్తున్నది అదే గనుక జరిగితే తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అవుతుందని అలా జరగకూడదు అనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటలలో మాత్రమే ప్రజాపాలన అనకుండా ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ చిత్తశుద్ధితో అమలు చేయాలని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మహాసభ తక్షణమే ఆపరేషన్ కాగర్ ను నిలిపివేసి పౌర ప్రజాస్వామ్య హక్కులు రక్షించాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం మానుకోవాలని నిరుద్యోగతనం నిర్మూలించాలని రైతు పంటలకు గిట్టుబాటు ధరల చెల్లింపు చట్టం చేసి అమలు చేయాలని వ్యవసాయ మార్కెట్లలో మార్కెట్ చార్జీలన్ని పంట కొనుగోలుదారుడు చెల్లించాలి మార్కెట్ ఉద్యోగులుగా గుర్తించేందుకు మార్కెట్ చట్టాలను సవరించి అమలు చేయాలి కల్తీ విత్తనాలు ఎరువులు,పురుగుమందులను తయారు చేసేవారి విక్రయించే వారి ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విధంగా కొత్త విత్తన చట్టం చేసి అమలు చేయాలి రైతులు కౌలు రైతుల ప్రభుత్వ ప్రైవేటు రుణాలన్నిటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రద్దుచేసి కొత్త అప్పులు ఇచ్చే విధంగా మొదలగు తీర్మానాలను మహాసభ ఆమోదించింది.నూతన రాష్ట్ర కమిటీ తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ కార్యదర్శిగా ఎన్ చంద్రశేఖర్ కార్యదర్శివర్గ సభ్యులుగా లింగంపల్లి శ్రీనివాసరెడ్డి మోర్తాల చందర్ రావు సింగతి సాంబయ్య పానుగంటి నరసయ్య మాదం తిరుపతి మాడిశెట్టి అరుణ్ కుమారులు రాష్ట్ర కమిటీ సభ్యులుగా తాటికొండ రవి, సంద గణేష్, మాలోతు రాజేష్ నాయక్, పెద్ది సూరి,నాచారం శేఖర్ మరో ముగ్గురిని భవిష్యత్తులో కో ఆప్షన్ సభ్యులుగా చేసుకోవాలని బాషికార్ల బాబుని శాశ్వత ఆహ్వానితులుగా నిర్ణయిస్తూ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించనైనది.

# సుపరిపాలనకు స్ఫూర్తి అహల్యబాయి జీవితం.




మన సాక్షి గొంతుక/మల్యాల అహల్యబాయి జయంతి ఉత్సవాలు బిజెపి మల్యాల మండలాధ్యక్షులు గాజుల మల్లేశం. ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు సన్మానం మల్యాలలో పుణ్యశ్లోక, రాజమాత రాణి అహల్యబాయి హెూల్కర్ గారి 28 ఏళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న కులవృత్తులను చేసుకోవడానికి అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు ఇచ్చి కులవృత్తులను, చేతి వృత్తులను ప్రోత్సహించిందని అహల్యబాయి హెూల్కర్ జన్మదిన వేడుకల బిజెపి మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో. మల్యాలలో చేనేత వస్త్రాలు తయారు చేస్తున్న రమేష్. శంకరయ్య. పన్నాటి శంకరయ్య. మహేష్ కార్మికులను సన్మానం చేశారు. నాయకులతో కలిసి వస్త్రాలు తయారుచేసే విధానాన్ని పరిశీలించారు. రెండు వందల డెబ్బై సంవత్సరాల క్రితమే రాణి అహల్యబాయి తన ఏలుబడిలో ఉన్న రాజ్యంలోని మహేశ్వరం వద్ద వస్త్ర పరిశ్రమలను నెలకొల్పి చేనేత వృత్తిని ప్రోత్సహించినదని ఆకాలంలోనే బంగారు, వెండితో జరి, పట్టు చీరలు తయారుచేశారని ఆచీరలు మహేశ్వరం చీరలుగా ఎంతో ప్రాచుర్యం పొంది విదేశాలకు సైతం ఎగుమతి చేశారని అన్నారు.రాణి అహల్యబాయి నిత్యం ప్రజాక్షేత్రంలో పర్యటించి రోజుకొక్క చేతివృత్తుల వారితో, కులవృత్తుల వారితో విడివిడిగా సమావేశమయి వారి సమస్యలకు పరిష్కారం చూపేవారని అంతేకాకుండ వారితో కుల, మత, వర్ణ, లింగ భేదం లేకుండా సహాపంక్తి భోజనాలు కూడా చేసేవారని అందుకే ఆమెను రాజమాత అని పిలిచేవారని అన్నారు. ఎలాంటి నేలల్లో ఎలాంటి పంటలు వేయాలి రైతులకు ఎంతమేరకు రాయితీ ఇవ్వాలో అని నిర్ణయించి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించిందని తెలిపారు. అహల్య బాయి గారియొక్క పాలనను స్ఫూర్తిగా తీసుకొని నేడు నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తున్నారని అందుకే చేతి వృత్తులను, కులవృత్తులను ప్రోత్సహించడానికి విశ్వకర్మ యోజన పథకం, ఆత్మ నిర్భర్ భారత్,మేక్ ఇండియా, మేడ్ ఇండియా, స్కిల్ ఇండియా ద్వారా పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తూ ప్రపంచ ఆర్థికవ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని 4వ స్థానానికి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని దేశంలో ప్రాథమిక రంగం అయిన వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ ఎరువులపై వేలకోట్లు రాయితీలు ఇచ్చి పెట్టుబడి సాయంగా ఏడాదికి ఎకరాకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా అరువేల రూపాయలు ఇచ్చి రైతును రాజును చేయాలనే దృఢ సంకల్పంతో అహల్యబాయి,అంబెడ్కర్ గార్ల ఆలోచనలకు అనుగుణంగా అంత్యోదయ అనే మూల సిద్ధాంతంతో నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తున్నారని అందుకే పదకొండేళ్ల పాలనలో 18వేల ఆదివాసీ గ్రామాలకు, తండాలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించారని అన్నారు.అనంతరం చేనేత కార్మికులకు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఓబీసీ మద్దతుల్లో ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. కరబుజ చక్రం గౌడ్. కటకంలత. అవుదుర్తి రమ. సునంద.రాజ్ కుమార్. బండారి రాజు. సొనాకుల శ్రీనివాస్. గోవర్ధన్ రెడ్డి. మిరుదొడ్డి హరీష్. గడ్డం చిన్న మల్లేశం. కటకం హర్షవర్ధన్. సంఘ శంకర్. బైరి విజయ్. పంబాల గంగాధర్. తదితరులు పాల్గొన్నారు..

# చలో వరంగల్ విజయవంతం చేద్దాం

**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కీ ఘన స్వాగతం పలకడానికి సిద్ధం కండి**

**ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహేశ్వరం మండల్ ఇన్చార్జి బక్కని. రవి మాదిగ**

**ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ**

**ఈ నెల 31 న ఛలో వరంగల్ రైల్వే స్టేషన్...**



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రం లోని ఎమ్మార్పీఎస్ నాయకులు...పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలిరండి ...ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ మాదిగ మహేశ్వరం మండలం అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ఎర్ర గణేష్ మాదిగ మహేశ్వరం మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికిమహేశ్వరం మండలం నుండి ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని మరియుజిఅదే రోజు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. మరియు అనుబంధ సంఘాల నాయకులు కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.కులం పేరు చెప్పుకోవడానికి భయపడే స్థాయి నుండి మాదిగ పేరు పక్కన పద్మ శ్రీ తీసుకొచ్చిన మహనీయుడు పల్లెలో పలకరింపుకి రాష్ట్రపతి భవన్ లో బలంగా పలకరించిన గనుడు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ కి ఘనస్వాగతం పలుకుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ... ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గణేష్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నర్మూడ అర్జున్ మాదిగ, బక్కని అశోక్ మాదిగ,ఎర్ర శేఖర్ మాదిగ, తిరుమలి కృష్ణ మాదిగ,ఎర్ర నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు....

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఓ మిత్రమా.. ఈ పరమార్థం తెలుసుకో...

జడ్జి తీర్పు రాస్తే
ఒకరికి ఉరి..
న్యాయమూర్తి గుండెలో
ఆరని సెగ..
రాస్తున్న పెన్నులో
సిరా ఆవిరి..!
బిబిబిబిబిబిబి
రహదారికి ఎంత క్షమ..
గుండె మీద తంతున్నా
చేరుస్తుంది గమ్యం..
బిబిబిబిబిబిబిబి
కిడ్నీ అమ్మితే ఒకరి కృతజ్ఞత..
బాగయ్యే అమ్మ రుగ్మత..
బిబిబిబిబిబిబిబి
ఈరోజు చేసిన
ఇడ్లీ వడలు అమ్ముడైపోతే
నేటి రాబడి రేపటికి పెట్టుబడి
బిబిబిబిబిబిబి
పెళ్లి సంబంధం కోసం
తిరుగు..
ఎన్నో చెప్పుల జతలు అరుగు..
ఒకనాడు అమ్మాయి తండ్రికి..
ఇప్పుడు అబ్బాయి నాన్నకి..!
బిబిబిబిబిబిబి
చాన్నాళ్ళయింది
ఇంకు పెన్ను తీసి..
రాస్తుంటే సిరాబుడ్డి కళ్లలో
ఆనందాల తడి..
బిబిబిబిబిబిబి
పెళ్లి అవుతోంది..
బంధువులు
సగం తాగి వదిలేసిన మజా..
పనోళ్ల ఇంట్లో పిల్లలకు
మరునాడు మజా..
బిబిబిబిబిబిబి
నిరుద్యోగికి ఎన్నో కడుపు నిండని రోజులు..
వచ్చే ఉద్యోగం చెయ్యడానికి
పనికిమాలిన పోజులు..!
బిబిబిబిబిబిబిబి
పెట్రోల్ ఖరీదు పెద్ద నోట్లలో..
డిజిటల్ మాయలో
కనపడని చిల్లర కోట్లలో..!బిబిబిబిబిబిబి
వినాయక చవితి సందట్లో..
డీజే సౌండ్లతో
ప్రాణాలు గుప్పిట్లో..
బిబిబిబిబిబిబిబి
ముగిసిన పశువు కత..
యజమాని రుణం
చెప్పుల జత..

సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్



## జాకారం గురుకులంలో ప్రవేశాల దరఖాస్తులకు ఆహ్వానం.. హెడ్మాస్టర్ ఎం అనిత...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్



మన సాక్షి గొంతుక మే 29 హైదరాబాద్ ములుగు జిల్లాలోని జాకారం నందు గల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల మినీ గురుకులంలో 2025 26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు పొందడానికై ఆసక్తి కలిగిన గిరిజన బాలికల తల్లిదండ్రులు ఆధార్ కార్డు రేషన్ కార్డ్ పుట్టిన తేదీ మరియు కులం ఆదాయం సర్టిఫికెట్లతో నేటి నుండి జూన్ 6వ తేదీ లోపల జాకారం మినీ గురుకులంలో దరఖాస్తులు సమర్పించాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ జాకారం హెడ్మాస్టర్ ఎం అనిత మీడియాకు తెలియజేశారు. అలాగే 1 వ తరగతిలో 30 సీట్లు రెండవ తరగతిలో 12 సీట్లు మూడో తరగతిలో ఐదు సీట్లు ఖాళీగా ఉన్నట్లు హెడ్మాస్టర్ ఎం అనిత తెలిపారు.

## ప్రైవేట్ స్కూల్ లలో ఫీజుల దోపిడీని అరికట్టి అనుమతిలేని స్కూల్ లపై చర్యలు తీసుకోవాలి

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) కార్యాలయం సమావేశంలో జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు,బట్టలు,పెన్నులను విద్యా సంవత్సరం ప్రారంభమౌతున్న సమయంలో విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తారు. వాటిపై చర్యలు తీసుకునే విధంగా దానిపైన వెంటనే టాక్స్ ఫోర్స్ వేసి ప్రవేట్ స్కూల్ లను తనిఖీ చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని . పేద మధ్య తరగతి ప్రజలను మభ్యపెట్టి లక్షల రూపాయలు ఫీజులను దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్. టీఎస్ఎస్ఓ రాష్ట్ర కోదిఆర్డినేటర్ క్రె సుదర్శన్,టీఎస్ఎస్ఓ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి మీసాల వర్షిత్,టీఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు.సుధాకర్ సంపత్,,గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.




## ఫీజుల దోపిడీకి చెక్ పెట్టాలి!




రాజేంద్ర నగర్, మే 29 (మన సాక్షి ప్రతినిధి)ప్రైవేట్ పాఠశాలల్లో నిర్బంధ విక్రయాలు, అధిక ఫీజులు, అనుమతులు లేని విద్యాసంస్థల బీభత్సాన్ని తక్షణమే అరికట్టాలని టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఆరంఘర్‌లోని టీఎస్ఎస్ఓ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ"పుస్తకాలు, యూనిఫార్ములు, పెన్నుల పేరుతో పిల్లల తల్లిదండ్రులపై భారం మోపుతున్నారు. విద్యా హక్కును వాణిజ్యంగా మలుచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి, వెంటనే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి తనిఖీలు చేయాలి. లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించాల్సి వస్తుంది" అని స్పష్టం చేశారు.ప్రభుత్వ ప్రాథమిక విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేసి ప్రైవేట్ స్కూళ్లకు అవకాశం ఇవ్వడం వల్లే ఈ దురవస్థ ఏర్పడిందని ఆయన విమర్శించారు. పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక స్థితిని లెక్కచేయకుండా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర కోఆర్డినేటర్ క్రె సుదర్శన్, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి మీసాల వర్షిత్, రాష్ట్ర నాయకులు సుధాకర్ సంపత్, గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ "విద్య అనేది హక్కు. దాన్ని డబ్బు సంపాదించే పద్ధతిగా మార్చిన వారిపై చర్యలు తీసుకోకపోతే, టీఎస్ఎస్ఓ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించుతుంది" అని హెచ్చరించారు.ప్రభుత్వం స్పందించకపోతే నిరసనలు తప్పవని నేతలు పేర్కొన్నారు.

## ఇల్లు కల కాదు... ప్రభుత్వం దానికి ఆకారం ఇచ్చింది!

### శంషాబాద్‌లో 524 మంది లబ్ధిదారులకు పత్రాల పంపిణీ చేసిన, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మే 29 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):"ఇల్లు కల కాదు... ఇప్పుడు అది ప్రతి పేద కుటుంబానికి నిజం అవుతోంది" అంటూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన 524 ఇండిరమ్మ ఇళ్ల పత్రాలను లబ్ధిదారులకు బుధవారం శంషాబాద్ మహిళా భవనంలో ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇల్లు అనేది ఓ జీవిత సాధన. ప్రభుత్వ ప్రణాళికల వల్ల ఇప్పుడు పేదలకు అది దక్కుతోంది. ఒక్కొక్క ఇంటికి రూ. 5 లక్షల ఉచిత ఆర్థిక సహాయం ఇవ్వడం దేశంలోనే తొలిసారి. ఇది కేవలం గృహ నిర్మాణమే కాదు... పేదల భద్రత, గౌరవానికి చిహ్నం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది. పథకాల అమలులో పారదర్శకతతోపాటు, సమర్థతకు అధికారులు పాటుపడుతున్నారు. వారిని అభినందించాలి. ఇంకా ఇళ్లు రాని వారు దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా తప్పకుండా మంజూరు చేయించేందుకు కృషి చేస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకుడు గణేష్ గుప్త మాట్లాడుతూ, "ఇండిరమ్మ గృహాల పథకం కేవలం నిర్మాణాలకి సంబంధించదని, అది ప్రతి పేద కుటుంబానికి గౌరవ జీవితం ఇచ్చే చైతన్యప్రదాతగా నిలుస్తోందని" చెప్పారు.దూడల వెంకటేష్ గౌడ్ (నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్) మాట్లాడుతూ, "ఇల్లు కలగా కాకుండా హక్కుగా ప్రజలకు అర్హతగా అందించాలన్న దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇది సామాజిక సమానత్వానికి పునాది వేస్తోంది" అని అభిప్రాయపడ్డారు.మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కొలన్ సుష్మా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ఇల్లు మహిళ భద్రతకు కీలకం. సొంత ఇంటి కల నెరవేరితే ఆర్థికంగా, మానసికంగా మహిళలు బలపడతారు. ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది" అని అన్నారు.మాజీ కౌన్సిలర్ జాంగీర్ ఖాన్ మాట్లాడుతూ, "ఇల్లు మంజూరులో మత, కుల భేదాలు లేకుండా ప్రభుత్వం పద్ధతిగా ముందుకు సాగుతోంది. ప్రభుత్వ పథకాలపై గ్రామస్థాయిలోనే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది" అన్నారు.యువ నాయకుడు తోకల మురళీకృష్ణ మాట్లాడుతూ, "ఇల్లు కల అనుకునే రోజులు పోయాయి. ప్రభుత్వం దాన్ని వాస్తవం చేసింది. యువత భవిష్యత్‌పై నమ్మకం పెంచుకునేలా మార్పు వస్తోంది" అని పేర్కొన్నారు.మాజీ కౌన్సిలర్ అజయ్ మాట్లాడుతూ, "ఇల్లు పొందిన ప్రతి ఒక్కరి ముఖంలో ఆనందం స్పష్టంగా కనిపించింది. ఇది వారి జీవితంలో మలుపు తీసుకువచ్చే నిర్ణయం. ఇటువంటి పథకాలు పేదల ఆశయాలకు కొత్త ఊపిరిని ఇస్తాయి" అని అన్నారు.ఈ కార్యక్రమానికి అధికారులు, నాయకులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు హాజరయ్యారు. ఉదయం నుంచే కార్యక్రమ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## శంషాబాద్ మున్సిపాలిటీలో ఎనిమిదో వార్డు సీసీ రోడ్డు పనులు పరిశీలన

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమర్థనలో అభివృద్ధి పనులు వేగవంతం



శంషాబాద్, మే 29: మన సాక్షి గొంతుక శంషాబాద్ మున్సిపాలిటీలోని ఎనిమిదో వార్డు బృందావన్ టౌన్షిప్ ప్రాంతంలో సీసీ రోడ్డు పనులను యువ నాయకుడు తోకల మురళీకృష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూర్తి మద్దతు అందిస్తున్నారు.తోకల మురళీకృష్ణ మాట్లాడుతూ, "8వ వార్డు లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మొత్తం పనులలో దాదాపు 90 శాతం పూర్తిచేసాము. మిగిలిన 10 శాతం పనులు త్వరలో పూర్తి చేస్తాం. పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం" అని తెలిపారు.కాలనీవాసులు మాట్లాడుతూ, "మాకు ముందుగా తెలియకుండా పనులు చేపడుతున్న మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి, యువ నాయకుడు తోకల మురళీకృష్ణ మా సమస్యలకు ఎప్పుడూ స్పందిస్తూ ఉంటారు. అభివృద్ధి పనులు చేతికి పట్టేలా చేస్తూ అందరికీ సేవలు అందిస్తున్నారు. భవిష్యత్తులో కూడా వారు ఇలానే సహకరించాలని కోరుకుంటున్నాం" అన్నారు.పరిశీలన సందర్భంగా యువ నాయకులు, స్థానికులు అభివృద్ధికి చెందిన మరిన్ని పనులు చేపట్టాలని, బాధ్యతలు మరింతగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.ప్రజా సదుపాయాల పెంపుపై కృషి చేస్తున్న శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో వేగవంతమైన మార్పులకు శ్రీకారం కల్పిస్తోంది.



## ధాన్యం తరలింపుకు వాహనాలను ఏర్పాటు...

మన సాక్షి గొంతుక /తొర్రూరు మే 29. కొనుగోలు కేంద్రాలలో కాంటాలు పెట్టి సిద్ధంగా ఉన్న చోటుకు వాహనాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించడం జరుగుతుందని తొర్రూరు తహసిల్దార్ జీ. శ్రీనివాస్ తెలిపారు. గురువారం రెవెన్యూ సిబ్బంది ఆర్టీవో సిబ్బంది సంయుక్తంగా పాల కేంద్రం దగ్గర తిష్ట వేసి ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి కొనుగోలు కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా తొర్రూరు తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తొర్రూరు మండలం లోని పలు గ్రామాలలోనీ కొనుగోలు కేంద్రాలలో వాహనాలు కొరత ఉండడంతో పాలకేంద్రం చోట తిష్ట వేసి ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి అవసరం ఉన్న కొనుగోలు కేంద్రానికి తరలించి రైతుల ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నామని అన్నారు. గురువారం చీకటాయపాలెం, వెలికట్ట, చర్లపాలెం, అమ్మాపురం, గుర్తూరు, గోపల గిరి, నాంచారి మదూర్, హరిపిరాల గ్రామాలకు 15 లారీలు రెండు డీసీఎంలను తరలించి కాంటాలు పెట్టిన ధాన్యాన్ని మిల్లులకు తరలించామన్నారు. పాల కేంద్రం దగ్గర ఆర్టీవో సిబ్బందితో తిష్ట వేసి ఖాళీగా వస్తున్న లారీలు డీసీఎంలను కొనుగోలు కేంద్రాలకు తరలించామని సహకరించిన డీసీఎం లారీ డ్రైవర్లు ఓనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ కొనుగోలు కేంద్రంలోనైనా కాంటాలు పెట్టి సిద్ధంగా ఉండి వాహనాలు లేకపోతే వెంటనే మాకు తెలియజేస్తే వాహనాన్ని అరేంజ్ చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) బషీర్, రెవెన్యూ సిబ్బంది యశ్వంత్, దూగుంట్ల శ్రీనివాస్, ప్రశాంత్, సుధాకర్, రమేష్, ఆర్టీవో సిబ్బంది వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.కార్యక్రమంను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరియు కలెక్టర్ సత్యప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో స్థానిక.శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం మరియు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరిగింది.శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలలో ఏనాడు ఒక్క పేదవానికి కూడా ఇల్లు కట్టించలేదు.ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇండ్లు కట్టించామన్నారు. కానీ మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అసలైన పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇంద్రమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు.మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించామన్నారు. అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సదుపాయం కల్పించామన్నారు.ప్రజా ప్రభుత్వంలో నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా లోన్స్ మంజూరు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకుంటే దశలవారగా బిల్లులు వస్తాయన్నారు.గత పాలకులు రైతులు వరివేస్తే ఉరి అని అన్నారు కానీ , మన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు వరి వేస్తే సిరులు కురుస్తున్నాయన్నారు.ఆనాడు తప్పుతాలు పేరు మీద క్వింటాల్కు నాలుగు నుంచి ఐదుగురు కిలోలు కటింగ్ పెట్టారన్నారు.గత టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారు..వచ్చే ఎలక్షన్ నాటికి ఇల్లు లేని ప్రతి నిరుపేదకి ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆర్డిఓ హౌసింగ్ అధికారులు ఎంపీడీవో ఎంఆర్ఓ సంబంధిత అధికారులు, మరియు నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వర్ గౌడ్ , సింగల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగారెడ్డి తోట్ల చంద్రశేఖర్ మరియు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగానంద్ రెడ్డి, వెలమ లక్ష్మారెడ్డి , ధరమాదిరెడ్డి , జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మేకలక్ష్మణ్, సొంత ప్రకాష్ రెడ్డి కనకట్ల జలంధర్ దిండు ప్రవీణ్ , నరసింహారెడ్డి , ప్రతాప్, వీరభక్తిని ప్రసాద్ ,కంచర్ల లక్ష్మణ చారి ,నక్కా అనిల్ ,మిట్టీ శీను, బండి రవి ,బివి రమణ ,ముద్దం శ్రీనివాస్ ,మరి లక్ష్మణ్, సురేష్, కటుకూరి తిరుపతి స్వామి రెడ్డి , ఎండి ఇమామ్, నాగులపేట సంజీవ్, కొండబత్తి అనిల్, వెంకటేష్ ,దూదం రామాంజనేయులు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

